కళ్యాణికి ఎంజీయూ డాక్టరేట్

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 29: నల్గొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ (ఎంజీయూ) బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో ఐఆర్ కళ్యాణి డాక్టరేట్ సాధించారు. ప్రొఫెసర్ అలువాల రవి పర్యవేక్షణలో 'ఎస్టడీ ఆన్ ఇన్వెస్ట్‌మెంట్ బిహేవియర్ ఆఫ్ టీచర్స్ ఫ్రమ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ ఆఫ్ హైదరాబాద్, తెలంగాణ స్టేట్'అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి కళ్యాణి సమర్పించిన పరిశోధనా గ్రంథాన్ని పరిశీలించిన ఎగ్జామినేషన్ బ్రాంచి అధికారులు ఆమెకు పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆమె ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లోని ఏఎంఎస్ స్కూల్ ఆఫ్ ఇన్ఫర్మేటిక్స్‌లో బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అధ్యాపకులు, కళాశాల యాజమాన్యం అభినందించారు.

నేడు డయల్ యువర్ డీఎం

కాచిగూడ, మార్చి 29: ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే ఆర్టీసీ లక్ష్యమని బర్కత్‌పుర డిపో మేనేజర్ ఎం.వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. నేడు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులు సమస్యలు, సలహాలను 900040 6069కు ఫోన్ చేసి తెలపాలని విజ్ఞప్తి చేశారు.

బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా వంశీకృష్ణ

రామంతాపూర్, మార్చి 29 : రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా బోరంపేట వంశీకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సీనియర్, మహిళా, యువ న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాపాలనలో ప్రాధాన్యం లేని బీసీలు

- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు సగం సీట్లు కేటాయించాలి
- ప్రజాపాలన పేరుతో కులపాలన చేయొద్దు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ , పాల్గొన్న బీసీ నాయకులు

బేగంపేట్, మార్చి 29: త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన బీసీలకు సగం పార్లమెంట్ స్థానాలను కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. సికింద్రాబాద్ విశ్వకర్మ సంఘం హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారితో కలిసి జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సబ్బండ కులాల మద్దతుతో అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీలను కాదని ఇతర పార్టీలో ఉన్న అగ్ర కులాల వారికి రాత్రికి రాత్రి తీసుకొచ్చి టిక్కెట్లు ఇవ్వడం ఎంత వరకు సమంజసమన్నారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బీసీ కులగణన చేపట్టాలని బీసీలకు రాజకీయ అధికారం దక్కాలని దేశంలోని బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీల రాజకీయ కూటమిని కలుపుకొని ముందుకెళ్తుంటే ..తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఒకే సామాజిక వర్గానికి పార్లమెంట్ టిక్కెట్‌లను కేటాయించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. స్వేచ్ఛ సమానత్వం ఆత్మగౌరవ నినాదంతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు పూర్తిగా దీనిని విస్మరించడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ 17 పార్లమెంట్ స్థానాలకు గానూ ఆరు స్థానాలను బీసీలకు ఇచ్చిందని అలాగే బీజేపీ ఐదు పార్లమెంట్ స్థానాలను బీసీలకు ఇస్తే కాంగ్రెస్ పార్టీ మాత్రం 12 పార్లమెంట్ స్థానాలు ప్రకటిస్తే అందులో బీసీలకు కేవలం ముగ్గురికి మాత్రమే ప్రకటించారని ఇంకో ఐదు స్థానాలు బీసీలకు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఒకవైపు ప్రజాపాలన అంటూనే..మరోవైపు కుల పాలన చేయడం మంచిది కాదన్నారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్, నాయకులు శ్యాంకుర్మా,నగేష్, లింగంగౌడ్, మహేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానం

వచ్చే నెల 21న నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించే మహవీర్ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీ గణేష్‌తో కలిసి తెలంగాణ రాష్ట్ర జైన్స్ అధ్యక్షుడు యోగేష్ జైన్‌లు సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి ఆహ్వానం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జైన్స్ ఉపాధ్యక్షులు సుభాష్ జైన్, కోశాధికారి మహేందర్ జైన్, ప్రధాన కార్యదర్శి అశోక్ జైన్, కంటోన్మెంట్ జైన్ సంఘం అధ్యక్షులు ప్రవీణ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.
– కంటోన్మెంట్, మార్చి 29:

కేంద్ర పథకాలను బస్తీ ప్రజలకు వివరించాలి

తుకారాంగేట్‌లో కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

అడ్డగుట్ట, మార్చి 29 : దేశంలో సుపరిపాలనను అందిస్తున్న ఘనత మోదీకే దక్కుతుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తుకారాంగేట్, శాంతినగర్ ప్రాంతాల్లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పార్టీశ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై ఎన్నికలకు సిద్ధమవ్వాలని ఆయన సూచించారు. బస్తీ, కాలనీల ప్రజలను నేరుగా కలిసి కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షులు శ్యామ్‌సుందర్, ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, బీజేపీ అడ్డగుట్ట డివిజన్ ఇన్‌చార్జ్ సీహెచ్ కన్నాభిరామ్, నేతలు రవిప్రసాద్ గౌడ్, మహేష్, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

మహేంద్రాహిల్స్‌లోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్

మారేడ్‌పల్లి, మార్చి 29: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. మహేంద్రాహిల్స్‌లో బీజేపీ నాయకుడు మల్క కొమరయ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ...కాంగ్రెస్ నాయకులు, సీఎం రేవంత్‌రెడ్డి మాటలకు హద్దు లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన స్వల్పకాలంలో వారి మాటలు కోటలు దాటుతున్నాయని తెలిపారు. ప్రశ్నించే గొంతు పేరుతో మల్కాజిగిరి ఎంపీగా గెలిచిన రేవంత్‌రెడ్డి ఐదు సంవత్సరాల కాలంలో ప్రజా సమస్యలను పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీతో 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన వాఖ్యాలపై ఈటల రాజేందర్ కౌంటర్ ఇచ్చాడు.
కాంగ్రెస్‌కు 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉంటే... కాంగ్రెస్ పార్టీ నుంచి 60 మంది ఎమ్మెల్యేలు బీజేపీ పార్టీ టచ్‌లోకి తీసుకోవడం పెద్ద విషయం కాదన్నారు. బీజేపీ టిక్కెట్ ఆశించిన వారందరితో కలిసి పని చేసి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలు నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని మరో సారి కోరుకుంటున్నట్లు తెలిపారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు

మత సామరస్యానికి ప్రతీకలుగా ఇఫ్తార్ విందులు నిలుస్తున్నాయని కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు నివేదిత అన్నారు. శుక్రవారం సాయంత్రం రెండో వార్డు రసూల్‌పురా గన్‌బజార్‌లో ముస్లింలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత హాజరయ్యారు. అనంతరం ముస్లిం సోదరులకు పండ్లు తినిపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు టీఎన్ శ్రీనివాస్, అజ్జూభాయ్, వాహెబ్ భాయ్, అంజద్, ఫసీ, నజీర్, అహ్మద్, కుమార్, దేవులపల్లి శ్రీనివాస్, మురళీ యాదవ్, భాస్కర్ ముదిరాజ్, వంగాల మల్లేష్ పాల్గొన్నారు.– కంటోన్మెంట్

యువతి అదృశ్యం

కవాడిగూడ : కాలేజీకి వెళ్లిన యువతి అదృశ్యమైన ఘటన గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ డి. రాజు తెలిపిన ప్రకారం.. గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కవాడిగూడకు చెందిన ఓ యువతి నర్సింగ్ కాలేజీలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నది. గురువారం కాలేజీకి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. యువతి తల్లి రేణుక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ రాజు వెల్లడించారు.

ఎస్టీ సెల్ చైర్మన్‌కు సన్మానం

కంటోన్మెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అనుబంధం ఎస్టీ సెల్ చైర్మన్‌గా నియమితులైన యాదగిరిని శుక్రవారం కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ గణేశ్ ఆ పార్టీ నాయకులతో కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, శ్రీనివాస్, అంకుష్, మల్లేష్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. – కంటోన్మెంట్, మార్చి 29 :

ఆకట్టుకున్న 'సూర్యోదయం' నాటక ప్రదర్శన

నాటకం ప్రదర్శిస్తున్న కళాకారులు

మల్లాపూర్, మార్చి 29 : తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర, టీవీ, నాటకరంగ అభివృద్ధి సంస్థ సౌజన్యంతో శివ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మల్లాపూర్ డివిజన్ నెహ్రూనగర్ పోచమ్మ ఆలయం వద్ద సూర్యోదయం 1215వ సందేశాత్మక నాట కాన్ని ప్రదర్శించారు. రక్త కన్నీరు నాగభూషణం, బళ్లారి రాఘవ అవార్డు గ్రహీత మాడుగుల వెంకట కృష్ణమోహన్ రచన, నటన దర్శకత్వం వహించిన ఈ నాటకంలో నటీనటులు తమ ప్రదర్శనతో చూపరులను ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవిరెడ్డి రామకోటేశ్వర్‌రావును నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. నటవర్గం మాడుగుల కృష్ణమోహన్, సహజనటి చంద్రకళ బిరుదు గ్రహీత జి. మనుప్రియ, రామాయణం సత్యనారాయణ, ఎంవీఎస్ ఫణిందర్, ఎంవీ సాయి పవన్, పరమేశ్వరచారి, జోగారావు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ 'ఫ్రైడే'

సికింద్రాబాద్ కంటోన్మెంట్ వ్యాప్తంగా ఉన్న చర్చిల్లో శుక్రవారం గుడ్‌ఫ్రైడే సందర్భంగా భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనల మధ్య భక్తులు గురువుల ఆశీర్వాదాలు పొందారు. కంటోన్మెంట్‌లోని కేజేఆర్ గార్డెన్‌లో సుమారు 10వేల మంది హాజరైన వేడుకల్లో సీనియర్ పాస్టర్, ఫౌండర్ పీజే స్టీఫెన్ పాల్ దైవసందేశం చేశాడు. ఏసుక్రీస్తు జీవితం గురించి వివరించారు. అనంతరం ఏసయ్య భక్తి గీతాలు ఆలపించారు.
నగరంలోని నలు మూలల నుంచి క్రైస్తవులు భారీగా తరలిరావడంతో కేజేఆర్ గార్డెన్ ప్రాంతం కిటకిటలాడింది.
–కంటోన్మెంట్/బొల్లారం, మార్చి 29

ప్రేమించిన యువతి.. మరో వ్యక్తిని పెండ్లి చేసుకోవడంతో..

మారేడ్‌పల్లి, మార్చి 29: ప్రేమించిన యువతి మరో వ్యక్తిని పెండ్లి చేసుకోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ప్రియుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. గుండ్లపోచంపల్లి ప్రాంతానికి చెందిన సందీప్ (21) పెయింటర్. కొంత కాలంగా అతడు ఓ యువతిని ప్రేమిస్తున్నాడు. ఇటీవల ఆ యువతి మరో వ్యక్తితో పెళ్లి చేసుకొని వెళ్లిపోయింది. ఈ విషయం తెలుసుకున్న అతడు తీవ్ర మనస్తాపానికి గురై గురువారం రాత్రి గుండ్లపోచంపల్లి– మేడ్చల్ రైల్వే స్టేషన్ల మధ్య రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు .

విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముషీరాబాద్, మార్చి 29: ఆజామాబాద్ డివిజన్ 11కేవీ శంకర్‌మఠ్, సాయిబాబా టెంపుల్, ఆప్కో, వైఎంసీఏ, డీడీహెచ్ ఫీడర్ల పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం సరఫరా నిలిపివేయనున్నట్లు డివిజన్ ఏడీఈ ఎం.విజయభాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం 6 నుంచి 7:30 గంటల వరకు..

శంకర్‌మఠ్, నల్లకుంట, పద్మకాలనీ, అమర్ మెటర్నటీ హాస్పిటల్, సాయిబాబా కమాన్, వీహెచ్ లైన్, ఆంధ్రాబ్యాంక్, నారాయణగూడ వాటర్ వర్క్స్, శాంతి థియేటర్, విఠల్‌వాడి, తెలంగాణ టూరిజం, తెలుగు అకాడమీ, నారాయణగూడ బ్లడ్‌బ్యాంక్, లింగంపల్లి, నృపతుంగ కాలేజ్, పోలీసు క్వార్టర్స్..

ఉదయం 7:30 నుంచి 8:30 గంటల వరకు

డీడీ హెచ్, సీసీ షరాఫ్ ఫీడర్ల పరిధిలోని విజ్ఞాన్‌పురి కాలనీ, డీడీహెచ్ ఆసుపత్రి, వీఎస్‌టీ మెయిన్ రోడ్, ఎస్ఆర్‌టీ క్వార్టర్స్, రాజేంద్రనగర్ కాలనీ, సీసీ షరాఫ్ ఆసుపత్రి, భూమన్నగల్లీ, కాచిగూడ రైల్వేస్టేషన్ శాలిని ఆసుపత్రి పరిసరాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తారు.

మాదిగలు చేసే తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలి

కవాడిగూడ: రాష్ట్రంలో మాల మాదిగలు సమానంగా ఉన్నారని, మాలలపై మాదిగలు చేసే తప్పుడు, గ్లోబల్ ప్రచారాన్ని మానుకోవాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం కవాడిగూడలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో మాదిగలు ఎంతమంది ఉన్నారో, మాలలు అంతే ఉన్నారని, ఈ విషయాన్ని పిడమర్తి రవి, గజ్జెల కాంతం గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. మాలలు బాగుపడితే ఓర్వలేని మాదిగలు తమ వైఖరి మార్చుకోవాలని అన్నారు. మాలలపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. కష్టపడ్డ మాలలకు సీట్లు ఇస్తే మాదిగలు ఓర్వలేక పోతున్నారని ఆయన మండిపడ్డారు.

తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని సికింద్రాబాద్ నియోజకవర్గంలో నాయకులు జరుపుకున్నారు.సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అడ్డగుట్ట,సీతాఫల్‌మండి,బౌద్ధనగర్,మెట్టుగూడ, తార్నాక డివిజన్ల పరిధిలో నాయకులు పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గరిగే ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్,మంద వెంకటస్వామి, కత్తెర శ్రీనివాస్ యాదవ్,ప్రసాదరావు,చిరంజీవిరాజు,విజయ్‌కుమార్,అలెక్స్,బాలకృష్ణ,నాయుడు తదితరులు పాల్గొన్నారు. – సికింద్రాబాద్

తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని టీడీపీ పార్టీ సికింద్రాబాద్ ఇన్‌చార్జి వల్లూరపు శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి కాసుల సుదర్శన్‌రెడ్డిలు అడ్డగుట్టలో ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చందర్, నర్సింహ, నటరాజ్, బాల్‌రాజ్, చిరంజీవి, శశికళతో పాటు తదితరులు పాల్గొన్నారు.
– అడ్డగుట్ట, మార్చి 29 :

మధుజ్యోతికి ఉత్తమ రచయిత్రి పురస్కారం

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 29: ద్రవిడ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కొలకలూరి మధుజ్యోతికి ఉత్తమ రచయిత్రి పురస్కారం వరించింది. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతి ఏటా అందించే ప్రతిభా పురస్కారాల ప్రదానంలో భాగంగా ఈ ఏడాదికి గాను ఉత్తమ రచయిత్రి పురస్కారాన్ని మధుజ్యోతికి అందజేశారు. ఆమె తెలుగులో ఎంఏ, పీహెచ్‌డీలతో పాటు తమిళం, అనువాదంలో పీజీ డిప్లొమాలు సైతం పూర్తి చేశారు. 30 సంవత్సరాల బోధన, పరిశోధన అనుభవం ఉన్న ఆమె పర్యవేక్షణలో ఇప్పటివరకు 13 మంది పీహెచ్‌డీలు, అయిదుగురు ఎంఫిల్ పూర్తి చేసి పట్టాలు పొందారు. 2011లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందారు. ఆమెకు పురస్కారం రావడం పట్ల ప్రొఫెసర్ అనురాధ, వేణుగోపాల్‌రెడ్డి, దుర్గాప్రవీణ్ అభినందించారు.

ఉత్తమ రచయిత్రి పురస్కారం అందుకుంటున్న ద్రవిడ విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ కొలకలూరి మధుజ్యోతి

పారిశుధ్యంపై అవగాహన ర్యాలీ

రాంనగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న పారిశుధ్య సిబ్బంది

ముషీరాబాద్, మార్చి 29 : బస్తీలు, కాలనీల్లో పారిశుధ్య పరిరక్షణకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరుతూ జీహెచ్ఎంసీ సర్కిల్–15 పారిశుధ్య సిబ్బంది, అధికారులు శుక్రవారం రాంనగర్ డివిజన్‌లోని పలు బస్తీల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. చెత్త సేకరణకు వచ్చే సిబ్బంది, రిక్షా వారికి ప్రజలు తమ ఇండ్లలోని చెత్తను ఇవ్వాలని, ఎక్కడపడితే అక్కడ వేయకూడదంటూ ప్రచారం నిర్వహించారు. ఆటో టిప్పర్లు, రిక్షాలను సద్వినియోగం చేసుకోవాలని, నగరాన్ని స్వచ్ఛనగరంగా ఉంచడానికి బాధ్యతతో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బంది, బీఆర్ఎస్ రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు రావుల పాటి మోజస్ పాల్గొన్నారు.

వజ్రాభరణాల అపహరణ

బంజారాహిల్స్, మార్చి 29: పని చేస్తున్న ఇంట్లో వజ్రాభరణాలు తస్కరించిన వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైం ది. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ 12లో నివాసం ఉంటున్న యష్ లల్వాని అనే వ్యాపారి ఇంట్లో మూడేళ్లుగా బీహార్‌కు చెంది న సాహెబ్ కుమార్(21) పనిమనిషి. ఇటీవల యష్ తల్లికి చెందిన మూడు వజ్రపు ఉంగరాల జతలు బీరువాలో పెట్టారు. పదిరోజుల తర్వాత చూడగా బీరువాలో పెట్టిన ఉంగరాలు కనిపించలేదు. అన్ని ప్రాంతాల్లో గాలించినా ప్రయోజనం లేకపోవడంతో సీసీ పుటేజీలను పరిశీలించడంతో పనిమనిషి సాహెబ్‌కుమార్ గదిలోకి వెళ్లినట్లు కనిపించింది. దీంతో అతడిపై అనుమానం వ్యక్తం చేస్తూ యష్ శుక్రవా రం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదుతో ఐపీసీ 381 సెక్షన్ కింద కే సు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సగర కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

చిక్కడపల్లి, మార్చి 29 : సగర కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని అఖిల భారత స గర మహాసభ అధ్యక్షుడు శెన్‌శెట్టి విజయేంద్రసాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం చిక్కడపల్లిలో అఖిల భారత సగర మహాసభ ఆధ్వర్యంలో సమావేశంలో మహాసభ ప్రధాన కార్యదర్శి హనుమంత్ సాగర్, కోశాధికారి పార్థసారథితో కలిసి విజయేంద్ర సాగర్ మాట్లాడారు. మ హాసభలో కొందరు గిట్టనివారు మార్చి 24న కార్యవర్గం అనుమతి లేకుండా సమావేశం నిర్వహించి ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించడాన్ని ఖండించారు. ఈ విధంగా కార్యవర్గం అనుమతి లేకుండా సమావేశం నిర్వహించి కుల ప్రతిష్టను దిగజార్చిన వారిపై చట్టపరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో రాజేశ్ సాగర్, శ్యాం సాగర్, శ్రీనివాస్ సాగర్, విజయకుమార్ సాగర్, సుధాకర్ సాగర్, నర్సింగరావు సాగర్, మంజుల పాల్గొన్నారు.

పోలీసు వృత్తికే వన్నె తెచ్చిన ఉమేశ్ చంద్ర

వెంగళరావునగర్, మార్చి 29: పోలీస్ శాఖ లో ఉత్తమ సేవలందించిన ఉమేశ్‌చంద్ర సేవ లు చిరస్మరణీయమని నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దివంగత ఐపీఎస్ చదలవాడ ఉమేశ్ చంద్ర జయంతిని శుక్రవారం ఎస్సార్‌నగర్ కూడలి వద్ద నిర్వహించారు. కూడలి వద్ద నున్న ఉమేశ్ చంద్ర విగ్రహానికి పూలమాలలు వేసి కమిషనర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రమశిక్షణతో పాటు విధి నిర్వహణలో అంకితభావం కనబరచిన ఉమేశ్ చంద్ర పోలీసు వృత్తికే వన్నె తెచ్చారన్నారు. ప్రజల రక్షణ కోసం అలుపెరుగని రీతిలో పనిచేసిన ఉమేశ్‌చంద్ర భావితరాలకు, పోలీసు యంత్రాంగానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారన్నారు.
ఈ సందర్భంగా ఉమేశ్ చంద్ర తల్లిదండ్రులు వేణుగోపాలరావు, నయనతారలను పరామర్శించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ హనుమంతరావు, ఏసీపీలు మోహన్‌కుమార్, పి.వెంకటరమణ, ఎస్సార్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ జానకిరాము లు, సంఘ సేవకులు కొత్తపల్లి మధుసూదన్‌రావు, సర్దార్ టిల్లూభాయ్, ఎస్సార్‌నగర్ పీఎస్ సిబ్బంది ఉమేశ్ చంద్ర విగ్రహానికి నివాళులర్పించారు.